సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 31/01/2019**

## ది కపోల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర – బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 35 A (సెక్షన్ 56 తో కలిపి) క్రింద నిర్దేశాలు

మార్చ్ 30, 2017 తేదీ ఆదేశాలద్వారా, ది కపోల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర, మార్చ్ 30, 2017 పని ముగింపు వేళల నుండి, ఆరు నెలల వరకు నిర్దేశాల పరిధిలోకి తేబడినది. ఈ నిర్దేశాలు ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, జులై 23, 2018 జారీ చేసిన ఆదేశాల ద్వారా, జనవరి 31, 2019 వరకు అమలులో ఉన్నాయి .

రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) సెక్షన్ 35 A, (సెక్షన్ 56తో సహా), సబ్-సెక్షన్ (1), ద్వారా తమకు దఖలుపరచబడ్డ అధికారాలు వినియోగించి, ది కపోల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్రకు, మార్చ్ 30, 2017 న జారీ చేయబడి జులై 23, 2018 ఆదేశాలద్వారా పొడిగించబడిన నిర్దేశాలు, మరొక ఆరు నెలల వరకు (అనగా ఫిబ్రవరి 01, 2019 నుండి జులై 31, 2019 వరకు) బ్యాంకుకు వర్తిస్తాయని, ప్రజలకు తెలియజేయడమైనది. ఈ ఆదేశాలు తిరిగి సమీక్షించవచ్చు.

పైన పేర్కొన్న ఆదేశాలలోని ఇతర నియమ నిబంధనలలో ఏ మార్పూ లేదు.

నిర్దేశాల అమలుకాలం పొడిగిస్తూ జారీచేసిన ఆదేశం DCBR.CO.AID. No. D-29/12.22.111/2018-19 తేదీ 24, 2019 నకలు, ప్రజల సమాచారార్థం, కపోల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి. ఆవరణలో, ప్రదర్శించబడినది.

పైన తెలిపిన మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడిందని రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందినట్లుగా, ఏ మాత్రమూ భావించరాదు.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/1798**